అధ్యాయం – 14

## అండర్ రైటింగ్

బీమా రక్షణ పొందడానికి తన ప్రతిపాదన, సుముఖతను తెలియచేస్తూ సమర్పించే అభ్యర్థన పత్రాన్ని "ప్రపోజల్" అంటారు. ప్రపోజల్ ను సమర్పించే వ్యక్తిని "ప్రపోజర్" అంటారు. ఏ స్థాయిలో రిస్కును అంగీకరించ వలసి ఉంటుందో, ఏ ఏ నిబంధనలను అనుసరించ వలసి ఉంటుందో నిర్ణయించే ప్రక్రియను "సెలక్షన్" లేక "అండర్ రైటింగ్" అంటారు. ఏజెంట్ ను ఫస్ట్ లైన్ (ప్రాధమిక) అండర్ రైటర్ అంటారు.
అండర్ రైటింగ్ ఎందుకంటే: 1) బీమా సంస్థలకు వ్యతిరేకంగా జరిపే జీవితాల ఎంపికను నిరోధించడం కోసం, మరియు, 2) రిస్కుల మధ్య సమానత్వ ఎంపిక (equity) మరియు వ్యక్తుల రిస్కు వర్గీకరణ గురించి.

అండర్ రైటర్ తీసుకొను నిర్ణయాలు: 1) ప్రమాణ జీవితాల (Standard Lives) యొక్క రిస్కు అంగీకారం, 2) ప్రమాణికేతర జీవితాల (Sub-Standard Lives) అదనపు ప్రీమియంతో అంగీకారం, 3) లీన్ తో అంగీకారం, 4) క్లాజులతో అంగీకారం, 5) తిరస్కరణ, 6) వాయిదా వేయడం.

రిస్కుల యొక్క వర్గీకరణ క్రింది జీవితాల వర్గాలపై ఆధారపడి ఉంటుంది: 1) తిరస్కరణ జీవితాలు, 2) ప్రమాణం కాని జీవితాలు, 3) ప్రమాణ జీవితాలు, 4) ప్రాధాన్యం గల జీవితాలు.
అపాయాలు 2 రకాలు: 1) నైతిక అపాయాలు, 2) భౌతిక అపాయాలు.

వైద్య పరీక్ష లేకుండా ప్రపోజల్ ను కొన్ని పరిమితులకు లోబడి పరిశీలించడాన్ని నాన్-మెడికల్ అండర్ రైటింగ్ అంటారు.

అండర్ రైటింగ్ లో అవలంబించే రేటింగ్ విధానాలు: 1) సంఖ్యాత్మక రేటింగ్ (Numerical Rating), 2) నిర్ణాయక అండర్ రైటింగ్.

01. క్రింది వాటిలో ఏది నైతిక అపాయానికి ఉదాహరణ కాగలదు ?
   - A) స్టంట్ ప్రదర్శించే సమయంలో స్టంట్ కళాకారుడు చనిపోతారు
   - B) బీమా చేసినందున ఓ వ్యక్తి ఎక్కువ పరిమాణంలో మద్యం సేవిస్తున్నారు
   - C) బీమా చేసిన వ్యక్తి సరిగ్గా ప్రీమియం చెల్లింపులు జరపలేదు
   - D) పాలసీ దస్తావేజులో ప్రతిపాదకుడు అబద్ధం చెప్పారు — B

02. మెడికల్ అండర్ రైటింగ్ లో వారసత్వ చరిత్ర ఎందుకు ప్రాముఖ్యం కలిగి ఉంటుంది ?
   - A) సంపన్న తల్లిదండ్రులు ఆరోగ్యకరమైన శిశువులను కలిగి ఉంటారు
   - B) తల్లిదండ్రుల నుంచి చిన్నారులకు కొన్ని వ్యాధులు వ్యాపిస్తాయి
   - C) నిరుపేద తల్లిదండ్రులు పోషక లోపం కలిగిన పిల్లలను కలిగి ఉంటారు
   - D) కుటుంబ వాతావరణం ఓ ముఖ్యమైన కారకం కాగలదు — B

03. ఓ బీమా కంపెనీలో అండర్ రైటర్ పాత్రను క్రింది వాటిలో దేని ద్వారా గుర్తిస్తారు ?
   - A) ప్రాసెస్ క్లెయిమ్ లు
   - B) రుస్క్ ల అంగీకారంపై నిర్ణయం
   - C) ఉత్పత్తి రూపకల్పన వాస్తుశిల్పి
   - D) వినియోగదారుల సంబందాల మానేజర్ — B

04. క్రింది వాటిలో ఏది అండర్ రైటర్ నిర్ణయం కాదు ?
   - A) ప్రామాణిక రేట్లలో రిస్క్ అంగీకారం
   - B) రిస్క్ తిరస్కృతి
   - C) రిస్క్ వాయిదా వేయడం
   - D) క్లెయిమ్ తిరస్కృతి — D

05. క్రింది వాటిలో ప్రామాణిక వయసు ధ్రువీదరణ కానిది ఏది ?
   - A) పాస్ పోర్ట్
   - B) బడి విడిచి వచ్చేటప్పుడు జారీ చేసే ధ్రువ పత్రం (T.C.)
   - C) జాతక చక్రం
   - D) జనన ధ్రువ పత్రం — C

06. క్రింది వాటిలో ఏ నిబంధన ఒక వ్యక్తికి బీమా చేయగల సామర్థ్యానికి ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది ?
   - A) రోజు వారీ జాగింగ్
   - B) నిషేదిత పదార్థాల దుర్వినియోగం
   - C) సోమరితనం
   - D) పనులు వాయిదా వేయడం — B

07. కింద ఉన్న అండర్ రైటింగ్ పద్ధతిలో ఒక అండర్ రైటర్ అన్ని ప్రతికూల లేదా వ్యతిరేఖ కారకాలకు సానుకూల రేటింగ్ పాయింట్లను (అలాగే సానుకూల లేదా అనుకూల కారకాలకు ప్రతికూల పాయింట్లను) అప్పగిస్తారు ?

A) న్యాయ నిర్ణయ (Judgement)
B) మధ్యవర్తిత్వ (Arbitrary)
C) సంఖ్యా పరమైన (Numerical Rating)
D) ఒకే అంచె ద్వారా (Single Step) C

08. రిస్క్ వర్గీకరణ కింద, మరణ పట్టిక సూచించిన ప్రామాణిక జీవితాలకు సంబంధించి ముందుగా చనిపోతారని ఎదురుచూసే వ్యక్తులను ____________ విభాగం కలిగి ఉంటుంది.

A) ప్రామాణిక జీవితాలు
B) ప్రాధాన్య రిస్కులు
C) తక్కువ ప్రమాణం కలిగిన జీవితాలు
D) తిరస్కృతి జీవితాలు A

09. అమృత గర్భం దాల్చి ఉన్నారు. ఆమె టర్మ్ బీమా రక్షణ కోరారు. అమృతకు ఇవ్వడానికి కింది వాటిలో దేనిని అండర్ రైటర్ అత్యుత్తమమైనదిగా ఎంచుకుంటారు ? బాగా సరిపోయే ఐచ్చికాన్ని ఎంచుకోండి.

A) సాధారణ రేట్లలో అంగీకారం
B) అదనపు ప్రీమియంతో అంగీకారం
C) తిరస్కృత ప్రతిపాదన
E) నియంత్రిత నిబంధనతో అంగీకారం D

10. క్రింది బీమా ప్రతిపాదనల్లో ఏది నాన్-మెడికల్ అండర్ రైటింగ్ కింద అర్హత పొందే అవకాశం లేదు ?

A) ఐ.టి. కంపనీలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పని చేస్తున్న 26 ఏళ్ల సవిత
B) బొగ్గు గనిలో పని చేస్తున్న యాభై ఏళ్ళ మహేష్
C) బ్యాంకు లో పని చేస్తూ, రూ.కోటికి బీమా రక్షణ కోసం దరఖాస్తు చేసుకున్న 28 ఏళ్ళ సతీష్
D) డిపార్ట్ మెంటల్ స్టోర్ లో పని చేస్తూ, 10 సం.ల కాలపరిమితితో కూడిన ఎండోమెంట్ బీమా ప్రణాళిక కోసం దరఖాస్తు చేసుకున్న 30 ఏళ్ళ ప్రవీణ్ B

11. షీనా తీవ్ర మధుమేహంతో బాధపడుతుంది. ఆమె ఓ జీవిత బీమా పాలసీ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంలో, అండర్ రైటర్ చాలా వరకు అండర్ రైటింగ్ కోసం _________ ను ఉపయోగిస్తారు. బాగా ఖచ్చితమైన సమాధానాన్ని ఎంచుకోండి.

A) న్యాయ నిర్ణయ పద్ధతి (Judgement Method)
B) సంఖ్యాపరమైన పద్ధతి (Numerical Method)
C) మధుమేహం లాంటి అస్వస్థత రైటింగ్ లో ప్రధాన పాత్ర పోషించదు కాబట్టి పై పద్ధతుల్లో ఏదైనా సరే
D) మధుమేహం కేసులను పూర్తిగా నిరాకరిస్తున్నందున పైన పద్ధతులేవీ కావు A

12. సంతోష్ టర్మ్ బీమా కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆయన చనిపోగలరని భావించే రేటు సగటు ప్రామాణిక జీవితాలకన్నా చాలా తక్కువగా ఉంది. కాబట్టి తక్కువ ప్రీమియం చార్జి విధించవచ్చు. రిస్క్ వర్గీకరణలో సంతోష్ ను _____ క్రింద వర్గీకరించవచ్చు.

A) ప్రామాణిక జీవితాలు (Standard Lives)
B) ప్రాధాన్య రిస్క్ లు (Preferred Risks)
C) తక్కువ ప్రమాణం కలిగిన జీవితాలు (Substandard Lives)
D) తిరస్కరించిన జీవితాలు (Declaimed Lives) B

13. ఈ క్రింది ఏ సందర్భాలలో బీమా సంస్థలు వాయిదా గానీ తిరస్కరణ వంటి చర్యలు చేపట్టవచ్చు.

A) ఆరోగ్యంతో ఉన్న 18 సం. వ్యక్తులను
B) స్థూల కాయం ఉన్న వారిని
C) ఎయిడ్స్ తో బాధపడుతున్న వారిని
D) సొంత ఆదాయం లేని గృహిణులను C